జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

NIZAMABAD EDITION

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ 18 బుధవారం, నవంబర్ 2026 సంపుటి:16 సంచిక :286 వెల:రూ.1/- పేజీలు : 08

RNI No. TELTEL/2010/35558



Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

బెల్టు షాపులను వెంటనే మూసివేయాలి



- చిన్న వయసులోనే భర్తలను కోల్పోతున్న మహిళలు
- గ్రామాలలో విచ్చలవిడిగా అమ్ముతున్న మద్యం మహమ్మారిపై పోచారం ఆవేదన

ఇది పేదల ప్రభుత్వం.. పేదల సంక్షేమమే ధ్యేయంగా

పనిచేస్కుంది

- డిచ్‌పల్లి మండలంలో 790 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ
- దివ్యాంగులకు నెలకు రూ.4,016, ఇతర అర్హులకు రూ.2,016 చొప్పున పింఛన్
- రూరల్ నియోజకవర్గంలో కొత్తగా 3 వేల మందికి పైగా పింఛన్లు మంజూరు
- నియోజకవర్గాన్ని గుడిసెలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
- మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు వడ్డీలేని రుణాలు, ఉపాధి అవకాశాలు



డిచ్ పల్లి, ప్రజా జ్యోతి

అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా, ఎలాంటి పైరవీలకు తావులేకుండా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనను కొనసాగిస్తోందని పేర్కొన్నారు.

వివరాలు 2లో

పేద కుటుంబానికి అండగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

వెన్నెముక చికిత్స కోసం మహమ్మద్ ఖాజాకు రూ.2 లక్షల ఎల్ఓసీ మంజూరు

బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 17:



బాల్కొండ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ ఖాజా వెన్నెముక సంబంధిత అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన వైద్య చికిత్స నిమిత్తం మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి రూ.2 లక్షల ఖాజా (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించారు.ఈ మేరకు ఈ రోజు హైదరాబాద్‌లోని తన నివాసంలో మహమ్మద్ ఖాజా కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ మంజూరు పత్రం కాపీని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఖాజా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న తమలాంటి పేద కుటుంబానికి వైద్య చికిత్స కోసం రూ.2 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించి అండగా నిలిచిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంఆర్ ఎఫ్ నిధుల శాతం పెంచాలి

- చెక్కుల పంపిణీలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) :

సీఎంఆర్ఎఫ్ బిల్లులను సుమారు 50 శాతం ఇవ్వాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ లో గల క్యాంపు కార్యాలయంలో మంగళవారం సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరంలాంటిదన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలు వినియోగించుకునే ఈ పథకంలో 20 శాతం మాత్రమే ఇస్తున్నారన్నారు. అలాగే నియోజకవర్గంలోని ప్రజలకు ఆరోగ్యపరంగా ఎటువంటి అవసరం ఉన్నా.. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య మందేలా చూస్తానన్నారు. ప్రధానంగా దీర్ఘకాలిక వ్యాధులు, శస్త్ర చికిత్సలు అవసరమైతే నిమ్స్ లో కూడా వైద్యం అందేలా ఎల్ వోసీ ఇచ్చి సహకరిస్తామన్నారు. అలాగే బీబీ నగర్ లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఎయిమ్స్ లోనూ అద్భుతమైన వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు మఠం పవన్, జగదీష్ కులకర్ణి, మల్యాయి మహేందర్, విజయ మల్లేష్ యాదవ్, న్యాలం సునీత రాజు, కల్పే అర్చనా చిరంజీవి, జ్యోతి మురళి, నాయకులు పంచరెడ్డి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులను పట్టించుకునే నాథుడే లేడా?

వార్తల కోసం విలేకరులు కావాలి.. వారి కష్టాలు పట్టించుకునేవారు కరువయ్యారు!

ఇందల్వాయి (ప్రజా జ్యోతి)

నవంబర్. 17



ఇందల్వాయి: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తున్న విలేకరుల సంక్షేమాన్ని పట్టించుకునే అధికారులు, రాజకీయ నాయకులు కరువయ్యారని పలువురు విలేకరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వివరాలు 2లో

అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- పింఛన్ల మంజూరు పత్రాలు, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 17:

(ప్రజాజ్యోతి):



పెద్ద కొడప్‌గల్: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

వివరాలు 2లో



నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అండ

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 17

లింగంపేట: అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర శస్త్రచికిత్స అవసరమైన లింగంపేట మండలం కోమటిపల్లికి చెందిన బాధిత కుటుంబానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అండగా నిలిచారు. వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబం ఎమ్మెల్యేను సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రూ.1,25,000 విలువైన ఎల్ఓసి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు.ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేక సతమతమవుతున్న బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అందించిన సహాయం ఎంతో ఊరటనిచ్చింది. ఆపద సమయంలో స్పందించి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈఎంఆర్ఎస్ గాంధారి విద్యార్థుల ఘన విజయాలు

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (ప్రజాజ్యోతి)



జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన విద్యార్థి, ఉపాధ్యాయ బృందం ఈఎంఆర్ఎస్ గాంధారి పాఠశాల విద్యార్థులు సాధించిన విశేష విజయాలు సంస్థకు గర్వకారణంగా నిలిచాయి. పాఠశాలకు చెందిన విద్యార్థి కె. నవీన్ నీట్-2026 పరీక్షలో అర్హత సాధించి ప్రభుత్వ వైద్య కళాశాల, సిద్ధిపేటలో ప్రవేశం పొందగా

వివరాలు 2లో

విలేకరులను పట్టించుకునే నాథుడే లేడా?

మొదటిపేజీ తరువాయి

ఒకవైపు ఇందిరమ్మ ఇన్సూరెన్స్, మరోవైపు కేసీఆర్ ఇన్సూరెన్స్ అంటూ పలు బీమా పథకాల గురించి చర్చలు జరుగుతున్నప్పటికీ, విలేకరుల సంక్షేమం, వారి భద్రత, ఆరోగ్య బీమా విషయాలను పట్టించుకునే వారు ఎవరని ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించినప్పుడు విలేకరులు కావాలి. మండలంలో ఏదైనా సమస్య తలెత్తితే ప్రజల తరపున ప్రశ్నించడానికి విలేకరులు కావాలి. కానీ అదే విలేకరులకు కష్టం వచ్చినప్పుడు, వారి కుటుంబాల బాగోగులు తెలుసుకునే నాయకులు, అధికారులు ఎవరూ ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి ప్రభుత్వంలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నా, ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప విలేకరుల బతుకులు మాత్రం మారడం లేదని వాపోతున్నారు.తెల్లవారితే ప్రజా సమస్యల కోసం క్షేత్రస్థాయిలో తిరుగుతూ వార్తలు సేకరించే విలేకరి కుటుంబాన్ని ఎలా పోషిస్తున్నాడు? ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడా? అనారోగ్యానికి గురైతే వైద్యం ఎలా చేయించుకుంటున్నాడు? అనే విషయాలను పట్టించుకునే వారు కరువయ్యారని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు స్పందించి విలేకరులకు తగిన గుర్తింపు, ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, సంక్షేమ సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని విలేకరులు కోరుతున్నారు. ప్రజాస్వామ్యంలో ప?



అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 17: (ప్రజాజ్యోతి):



పెద్ద కొడప్‌గల్: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలనలో అర్హులైన కొందరికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అండగా నిలుస్తున్నాయని చెప్పారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందాలని, ఏ ఒక్క పేద కుటుంబం సంక్షేమ పథకాలకు దూరం కాకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



ఇది పేదల ప్రభుత్వం.. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది:ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

మొదటిపేజీ తరువాయి

మంగళవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే 790 మంది లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.

790 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు

డిచ్‌పల్లి మండల పరిధిలో మొత్తం 790 మంది లబ్ధిదారులకు నూతనంగా పింఛన్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. వీరిలో 435 మంది వితంతువులు, 96 మంది ఒంటరి మహిళలు, 230 మంది దివ్యాంగులు, 28 మంది గీత కార్మికులు, ఒకరు చేనేత కార్మికులు ఉన్నారని వివరించారు. దివ్యాంగులకు నెలకు రూ.4,016, మిగతా అర్హులైన లబ్ధిదారులకు నెలకు రూ.2,016 చొప్పున ప్రభుత్వం పింఛన్లు అందిస్తోందన్నారు. జిల్లా వ్యాప్తంగా 20 వేల మందికి పైగా కొత్త లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు కాగా, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోనే 3 వేల మందికి పైగా కొత్తగా పింఛన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. పింఛన్ల మంజూరులో కొంత ఆలస్యం జరిగినప్పటికీ అర్హులైన ప్రతి ఒక్కరికీ తప్పకుండా పింఛన్ అందిస్తామని భరోసా ఇచ్చారు. పింఛన్లు అందుకుంటున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ చరిత్ర త్యాగాల చరిత్ర

డిచ్‌పల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన నాయకత్వం, కార్యకర్తల బలం ఉందని ఎమ్మెల్యే అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం, దేశ నిర్మాణం కోసం ప్రాణత్యాగాలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వంటి మహానాయకులు దేశం కోసం చేసిన సేవలను గుర్తుచేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పింఛన్లు, సంక్షేమ పథకాలు కేవలం ప్రకటనలు, కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజాపాలనకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు రూ.9 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిందని, ఆ అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే అనేక ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ సంక్షేమం, అభివృద్ధిని సమర్థవంతంగా కొనసాగిస్తున్నామని వివరించారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటివరకు ఈ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి రూ.13 వేల కోట్లకు పైగా చెల్లించిందన్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని పేర్కొన్నారు.గత పదేళ్లలో పేదలకు కొత్త రేషన్ కార్డులు అందించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు అందిస్తూ, సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తోందన్నారు. కిలో సన్నబియ్యానికి రూ.52 చెల్లించి ప్రజలకు ఉచితంగా అందిస్తున్నామని వివరించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా రూ.79 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందించామని, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 150కి పైగా మహిళా సంఘ భవనాలను మంజూరు చేశామని చెప్పారు. మహిళా సంఘాలు బస్సులను అద్దెకు తీసుకుని నెలకు రూ.70 వేల వరకు ఆదాయం పొందేలా అవకాశాలు కల్పిస్తున్నామని, పెట్రోల్ బంకులు, ఇతర వ్యాపారాలు నిర్వహించేందుకు కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు.ఈ నెల 19న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని తెలిపారు.

ప్రతి పేదవాడి సొంతింటి కలను సాకారం చేస్తున్నాం

పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 3,500 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, రెండో విడతలో మరో 2,500 ఇళ్ల నిర్మాణానికి రంగం సిద్ధమైందని చెప్పారు. మొత్తంగా నియోజకవర్గంలో 6 వేల ఇళ్ల నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల కుటుంబాల్లో కనిపిస్తున్న ఆనందం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. రూరల్ నియోజకవర్గాన్ని గుడిసెలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇంటి స్థలం లేని పేదలకు 75 గజాల స్థలం కేటాయించి ఇళ్లు నిర్మించే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర.. ప్రతి గింజ కొనుగోలు

రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్‌కు శ్రీకారం చుడితే, నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులతో పాటు గృహ అవసరాలకు కూడా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర లభిస్తోందని, క్వింటాల్ ధాన్యానికి రూ.3 వేల కంటే తక్కువ ధరకు విక్రయించవద్దని రైతులకు సూచించారు. మరో రెండు రోజుల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనుందని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు.రైతును రాజు చేయాలంటే పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలని, అప్పుడే రైతు కుటుంబాల్లో ఆర్థిక సంతోషం వెల్లివిరుస్తుందని అన్నారు. రైతులకు ఎకరానికి సుమారు రూ.1.20 లక్షల వరకు ఆదాయం వచ్చేలా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

ఎల్‌నినో ప్రభావంపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. భూగర్భ జలమట్టాలు తగ్గుతున్నందున నీటిని పొదుపుగా వినియోగించాలని, రెండో పంటగా వరి సాగు చేయకుండా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వ్యవసాయానికి అందుబాటులో ఉన్న నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ కూలీలకు ఉపాధి తగ్గుతుందనే ఆందోళన నేపథ్యంలో ఉపాధి హామీ పథకం కింద పనిదినాలను 100 నుంచి 150 రోజులకు పెంచినట్లు తెలిపారు. కూలీలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

విద్య, గ్రామీణ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తూ నాణ్యమైన ఉచిత విద్య అందిస్తున్నామని చెప్పారు.నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని మల్కాపూర్‌లో సుమారు రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుకు సంబంధించిన చర్యలు కూడా ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, ఇతర సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 2047 రైజింగ్ తెలంగాణ లక్ష్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రతిపక్ష బీజేపీ అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తోందని విమర్శించారు. కేంద్రంలో 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు చేసిన అభివృద్ధి ఏమిటో స్థానిక ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రజలకు వివరించాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రూ.30 వేల కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వ సహకారం కోరినా స్పందన లేదని విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన నిధుల కోసం స్థానిక బీజేపీ ఎంపీ కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని హితవు పలికారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలు, చిల్లర రాజకీయాలకు స్పందించాల్సిన అవసరం తమకు లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాత్రమే జవాబుదారీగా ఉంటుందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, మాజీ ఐసీడీఎంఎస్ చైర్మన్ సాయారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబర్ సింగ్, పొలసాని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నర్సయ్య, సర్పంచుల ఫోరం రూరల్ నియోజకవర్గ అధ్యక్షుడు వాసు, అమృతాపూర్ గంగాధర్, ఉమ్మాజి నరేష్, ధర్మాగౌడ్, యాదగిరి, చాంగుబాయి, తారాచంద్ నాయక్, షాదుల్లా, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

బెల్టు షాపులను వెంటనే మూసివేయాలి

పోతంగల్, ప్రజా జ్యోతి నవంబర్ 17

పోతంగల్. గ్రామాల్లో విచ్చలవిడిగా వెలుస్తున్న బెల్టు షాపులను తక్షణమే మూసివేయాలని బాన్సువాడ ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోతంగల్ మండల కేంద్రంలోని ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పింఛన్ల పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ ప్రభుత్వం అత్యధికంగా సంక్షేమ పింఛన్లు అందిస్తోందన్నారు. పోతంగల్ మండలానికి కొత్తగా 447 పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. చిన్న వయసులోనే భర్తలను కోల్పోయి వితంతు పింఛన్లపై ఆధారపడుతున్న మహిళలను చూస్తుంటే బాధ కలుగుతుందన్నారు. మద్యానికి బానిసై కొందరు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతుండగా, మరికొందరు అధికమద్యం తీసుకోవడం వల్ల అనారోగ్యానికి గురై మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపు లే ఇందుకు ప్రధాన కారణమని, కల్తీ మద్యం విక్రయాలతో ప్రజల



ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని అన్నారు. గ్రామాల్లో ఎక్కడ బెల్ట్ షాపులు కొనసాగకుండా అధికారులు, గ్రామ సర్పంచులను, ప్రజా ప్రతినిధులు, స్థానిక ఎస్సై చర్యలు తీసుకోవాలని సూచించారు. అట్టి బెల్టు షాపులను మీరే దగ్గరుండి తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుపేదలకు ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్లతో పాటు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. పోతంగల్ మండలానికి 25 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూర అయిందని, దీని నిర్మాణం పూర్తయితే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ



పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించి అప్పుల పాలు కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సాయన్న, స్థానిక సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మాండ్లు, ఎంపీడీవో చందర్, తహసిల్దార్ సందీప్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుప్పాల శంకర్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు షాజీ పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హన్మాంత్, మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్, సీనియర్ నాయకులు యజూస్ ఖాన్, దిలీప్, గంగాధర్, కేశ వీరేశం, వివిధ గ్రామాల సర్పంచులు, లబ్ధిదారులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

ఈఎంఆర్ఎస్ గాంధారి విద్యార్థుల ఘన విజయాలు - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (ప్రజాజ్యోతి)

జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన విద్యార్థి, ఉపాధ్యాయ బృందం ఈఎంఆర్ఎస్ గాంధారి పాఠశాల విద్యార్థులు సాధించిన విశేష విజయాలు సంస్థకు గర్వకారణంగా నిలిచాయి. పాఠశాలకు చెందిన విద్యార్థి కె. నవీన్ నీట్-2026 పరీక్షలో అర్హత సాధించి ప్రభుత్వ వైద్య కళాశాల, సిద్ధిపేటలో ప్రవేశం పొందగా, ఎల్. సంతోష్ తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఈఎంఆర్ఎస్ సైన్స్ విభాగంలో టాపర్‌గా నిలిచి ప్రతిభ చాటుకున్నారు. వీరిద్దరూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసే అరుదైన అవకాశాన్ని కూడా దక్కించుకున్నారు. ఈ నేపథ్యంలో కె. నవీన్, డీసీఓ కామారెడ్డి శ్రీనివాస్ స్వామి, గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ అమర్ సింగ్, ఈఎంఆర్ఎస్ గాంధారి ప్రిన్సిపాల్ రవీంద్ర కుమార్, టీజీటీ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు గోపాల్ మండల్, ఈఎంఆర్ఎస్ గాంధారి ఎస్ఎస్ఏ ఎం. రవి తదితరులు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి విద్యార్థుల విజయాలను వివరించారు. విద్యార్థుల ప్రతిభను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ, కె. నవీన్ నీట్‌లో అర్హత సాధించి ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రవేశం పొందడం ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాగే ఎల్. సంతోష్ రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం పాఠశాలకు గర్వకారణమని కొనియాడారు. గిరిజన విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సమగ్ర వికాసానికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని, అవసరమైన అన్ని విధాలుగా తోడ్పాటు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల ఈ విజయాలు వారి కృషి, పట్టుదలతో పాటు ఉపాధ్యాయుల నిరంతర మార్గదర్శకత్వం, పాఠశాల యాజమాన్యం సహకారం మరియు జిల్లా అధికారుల ప్రోత్సాహానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఈ విజయాలు ఇతర గిరిజన విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పాఠశాల ప్రతినిధులు పేర్కొన్నారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, సమాన అవకాశాలు, సమగ్ర అభివృద్ధిని అందిస్తూ మరిన్ని విజయాలు సాధించే దిశగా ఈఎంఆర్ఎస్ గాంధారి నిరంతరం కృషి చేస్తోందనీ తెలిపారు.

ఏర్గట్లలో ఘనంగా గోపాష్టమి వేడుకలు

- గోమాత పూజతో ఆధ్యాత్మిక శోభ..
- గోసంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- విశ్వహిందూ పరిషత్ ఏర్గట్ల ప్రఖండ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

ప్రజాజ్యోతి , ఏర్గట్ల:

మండల కేంద్రంలోని గాంధీనగర్ హనుమాన్ దేవాలయంలో విశ్వహిందూ పరిషత్ ఏర్గట్ల ప్రఖండ ఆధ్వర్యంలో గోపాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్తీక శుద్ధ అష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు భక్తిప్రపత్తులతో గోపూజ చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు గోవు యొక్క ఆధ్యాత్మిక, సామాజిక, పర్యావరణ ప్రాధాన్యతను వివరించారు. భారతీయ సనాతన ధర్మంలో గోవును మాతృమూర్తిగా భావించి పూజిస్తారని, గోవులో సకల దేవతలు కొలువై ఉంటారని పురాణాలు పేర్కొంటున్నాయని తెలిపారు. గోవును పూజించడం ద్వారా సకల దేవతలను ఆరాధించిన ఫలితం లభిస్తుందని భక్తుల విశ్వాసమన్నారు.ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు గోవులను కాస్తూ గోపాలుడిగా ప్రసిద్ధి పొందిన పవిత్ర సందర్భానికి గుర్తుగా గోపాష్టమిని జరుపుకుంటారని వివరించారు. గోవుల సంరక్షణ, సేవ ద్వారా శ్రీకృష్ణుడి అనుగ్రహం లభిస్తుందని పేర్కొన్నారు.గోవు నుంచి లభించే పాలు, పెరుగు, నెయ్యి తదితర ఉత్పత్తులు మానవ జీవనంలో ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని, గోమయం సేంద్రియ వ్యవసాయానికి ఉపయోగపడుతుందని తెలిపారు. గోసంరక్షణ అనేది కేవలం ఆధ్యాత్మిక బాధ్యత మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు, భారతీయ సంస్కృతి సంప్రదాయాల



పరిరక్షణకు సంబంధించిన సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.గోపాష్టమి సందర్భంగా ప్రతి ఒక్కరూ గోవులకు గ్రాసం అందిస్తూ, వాటి సంరక్షణలో భాగస్వాములు కావాలని విశ్వహిందూ పరిషత్ ఏర్గట్ల ప్రఖండ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల శ్రీనివాస్, కే. రమేష్, కే. శ్రీనివాస్, రాజారపు నవీన్, ఎస్. సాయిరామ్, పిట్ల నరేష్, బొచ్చు హర్ష, కుశ నరసయ్య, ఎట్టెం శ్రీనివాస్, జక్కం వంశీ, గుండా విఠల్ తదితరులతో పాటు మహిళా భక్తులు పాల్గొన్నారు.

జీపీఓ మీసాల రవీందర్ ఆకస్మిక మృతి..

విషాదంలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు

ఇందల్వాయి(ప్రజా జ్యోతి) నవంబర్. 17



ఇందల్వాయి: మండలంలోని గౌరారం గ్రామ జీపీఓగా విధులు నిర్వహిస్తున్న మీసాల రవీందర్ మంగళవారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మరణవార్తతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, సహచరులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.ఈ సందర్భంగా తహసీల్దార్ జి. బాలయ్య మాట్లాడుతూ.. గత 12 నెలలుగా గౌరారం గ్రామ జీపీఓగా విధులు నిర్వహిస్తున్న రవీందర్ ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మాట్లాడుతూ, అందరితో కలిసిమెలిసి ఉండేవారని తెలిపారు. విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ప్రతి పనిని తన సొంత పనిగా భావించి బాధ్యతగా నిర్వహిస్తూ మంచి పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. రవీందర్ స్వస్థలం వన్నెలబి గ్రామమని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే ఆయన ఆకస్మిక మరణం ఎంతో బాధాకరమని బాలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విషాదకర సంఘటన మరెవరి కుటుంబంలోనూ చోటుచేసుకోకూడదని, రవీందర్ మృతి ప్రతి ఒక్కరినీ తీవ్ర దుఃఖానికి గురిచేసిందని తహసీల్దార్ జి. బాలయ్య విచారం వ్యక్తం చేశారు.

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సత్యశోధక్ విద్యార్థుల ఎంపిక

తెలంగాణ అండర్-19 జట్లలో స్నితిక రెడ్డి, అద్వైత్ రెడ్డిలకు చోటు

జాతీయస్థాయి స్టాప్ బాల్ పోటీలకు సత్యశోధకు విద్యార్థుల ఎంపిక ద్వారా హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపల్ ఆర్ : నర్సయ్య

సిరికొండ, ప్రజా జ్యోతి

సిరికొండ మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు క్రీడారంగంలో మరో విశిష్ట విజయాన్ని సాధించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 70వ జాతీయ పాఠశాల క్రీడా పోటీల్లో భాగంగా నవంబర్ 18 నుంచి 22 వరకు చండీగఢ్‌లో నిర్వహించనున్న అండర్-19 సాఫ్ట్‌బాల్ పోటీలకు పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు తెలంగాణ రాష్ట్రం తరఫున ఎంపికయ్యారు. బాలికల విభాగంలో నర్మల స్నితిక రెడ్డి, బాలుర విభాగంలో గాదరి అద్వైత్ రెడ్డి ఈ ఘనత సాధించారు. ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వీరు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఒకే పాఠశాల నుంచి బాలికలు, బాలురు రెండు విభాగాల్లో ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య ఎంపికైన విద్యార్థులకు ప్రత్యేక జ్ఞాపికలు అందజేసి అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్, అనీకేత్, మౌనిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు తూంపల్లి విద్యార్థినిలు ఎంపిక

సిరికొండ, ప్రజా జ్యోతి

సిరికొండ మండల కేంద్రంలోని తూంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు అండర్ 17 ఎస్జీఎఫ్ హాకీ టోర్నమెంట్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థా యిలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో తూంపల్లి విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు ప్రతిభా ఆధారంగా ఎంపికైన క్రీడాకారిణిలు, అఖిల,పల్లవి రూపిక,అఖిల, చికిత, స్రవంతి,రక్షిత రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల పిడి నాగేష్ తెలిపారు ఈ రాష్ట్ర స్థాయి పోటీలు వరంగల్ జిల్లాలో నవంబర్, 20,21,22, తేదీల్లో జరగనున్నట్లు వారు వెల్లడించారు జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను సిరికొండ మండల ఎంఈఓ పూసల రాములు, తూంపల్లి పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం ఏ మనోహర్, ఉపాధ్యాయ బృందం, అలాగే సర్పంచ్ రాజేందర్, ఉప సర్పంచ్ శ్రీకాంత్ మరియు గ్రామస్తులు ఘనంగా అభినందించారు



కమ్మర్‌పల్లిలో ఘనంగా గోపాష్టమి వేడుకలు

కమ్మర్‌పల్లి (ప్రజాజ్యోతి) నవంబర్ - 17 :

విశ్వహిందూ పరిషత్ కమ్మర్‌పల్లి ప్రఖండ ఆధ్వర్యంలో మంగళవారం గోపాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గోవులను పూజించి, గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోవుల సంరక్షణ, ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ హారిక, ఉపసర్పంచ్ అశోక్, జిల్లా ధర్మప్రసార ప్రముఖ్ వుట్నూర్ రాజశేఖర్, కమ్మర్‌పల్లి ప్రఖండ అధ్యక్షుడు భోగ రామస్వామి హాజరయ్యారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. హిందూ సంప్రదాయంలో గోమాతకు విశిష్ట స్థానం ఉందని, గోవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గోసేవ ద్వారా సమాజంలో ధార్మిక భావనలు, ఆధ్యాత్మిక చింతన పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మగ్గిడి లక్ష్మి, ఆమెటి నరేందర్, నల్ల గణేష్ గుప్తా, పసుపుల చంద్రమోహన్, భూషణ్ పెట్రోల్ బంక్ ప్రతినిధులు, సిలివేరి భూమేశ్వర్, సురుకుట్ల నరేష్, గుండోజి ప్రభాకర్, గుగ్గిలం కుటుంబ సభ్యులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



శక్తి వనరుల పొదుపు ఆవశ్యకత అనే అంశం పై రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీలకు సత్యశోధక్ విద్యార్థిని ఎంపిక

సిరికొండ, ప్రజాజ్యోతి

భారత ఇంధన వనరుల మంత్రిత్వ శాఖ మరియు ఇంధన సామర్థ్య బ్యూరో (బీఈఈ) సంయుక్త సహకారంతో నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టిపిసి) లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 18న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థిని జి. అక్షర ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య తెలిపారు.గత నెల అక్టోబర్ లో పాఠశాల స్థాయిలో 'శక్తి వనరుల పొదుపు ఆవశ్యకత' అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో ప్రతిభ కనబరిచిన 7వ తరగతి విద్యార్థిని జి. అక్షర రాష్ట్ర స్థాయి గ్రూప్-ఎ విభాగానికి ఎంపికైంది.ఎంపికైనందున మంగళవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినికి ప్రత్యేక జ్ఞాపికను అందించి అభినందించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ, నిరంతర అభ్యాసం వల్ల నైపుణ్యాలు మెరుగుపడతాయని, విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి ఆసక్తి ఉన్న అంశాలలో ప్రత్యేక శ్రద్ధ వహించి రాష్ట్ర స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సతీష్, లింగం, శంకర్, అనికేత్, రవి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలి

ఎంపీడీవో అనంతరావు ఇందల్వాయి (ప్రజా జ్యోతి) నవంబర్. 17



ఇందల్వాయి: మండలంలోని చంద్రాయన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలో జల సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో అనంతరావు ఈరోజు ఆకస్మికంగా పర్యటించి ఇంకుడు గుంతల ఏర్పాటుపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో అనంతరావు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ప్రతి ఇంటి వద్ద తప్పనిసరిగా ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకునేందుకు గ్రామపంచాయతీ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, సర్పంచ్ సహకారంతో వాటిని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.మంచినీటిని వృథా చేయకుండా ప్రతి నీటి బొట్టును సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఇంకుడు గుంతల ద్వారా వర్షపు నీటిని భూమిలోకి ఇంకించి భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చని వివరించారు.అనంతరం చంద్రాయన్‌పల్లి గ్రామంలో పర్యటించి, ఇదే విధంగా మండలంలోని ప్రతి గ్రామంలో జల సంరక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరటి రఘు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

జీర్ణకోశ శస్త్రచికిత్సలో సరికొత్త శకం

- సికింద్రాబాద్ యశోధ హాస్పిటల్ లాప్రోస్కోపిక్ , రోబోటిక్ సర్జన్ డా. సుధీర్ మూడద్ల

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి)

: సమస్యలకు సికింద్రాబాద్ యశోధ ఆసుపత్రిలో శస్త్రచికిత్సలకు సరికొత్త శకం ప్రారంభమైందని లాప్రోస్కోపిక్ , రోబోటిక్ సర్జన్ డా. సుధీర్ మూడద్ల అన్నారు. మంగళవారం నగరంలోని యశోధ మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా.సుధీర్ మాట్లాడుతూ ఆహారనాళం, కడుపు, కాలేయం, పిత్తాశయం, క్లోమగ్రంథి, చిన్నపేగు, పెద్దపేగు పురీషనాళానికి సంబంధించిన అనేక వ్యాధులకు అధునాతన లాపరోస్కోపిక్,రోబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా ఉపయోగించబడుతున్నాయన్నారు. ఆధునిక వైద్యరంగంలో లాపరోస్కోపిక్, రోబోటిక్ మినిమల్లీ ఇన్వేసివ్ శస్త్రచికిత్సా విధానాల్లో వస్తున్న సాంకేతిక అభివృద్ధి వైద్య చికిత్సలో సరికొత్త మార్పులకు నాంది పలుకుతోంది. ఈ ఆధునిక విధానాలు జీర్ణకోశ సంబంధిత వ్యాధుల చికిత్సలో మరింత ఖచ్చితత్వం, మెరుగైన దృశ్య స్పష్టత, మెరుగైన శస్త్రచికిత్స ఫలితాలను అందించేందుకు దోహదపడుతున్నాయి. హై-డెఫినిషన్ 3డి విజువలైజేషన్, అత్యాధునిక శస్త్రచికిత్సా పరికరాలు, మెరుగైన కదలికల సామర్థ్యం కలిగిన సాంకేతికతతో, చిన్న కోతల ద్వారానే అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలను కూడా మరింత ఖచ్చితత్వంతో నిర్వహించడం సాధ్యమవుతోందన్నారు. మినిమల్లీ ఇన్వేసివ్ సర్జరీ వల్ల చిన్న కోతలతో శస్త్రచికిత్స, తగిన రోగుల్లో శస్త్రచికిత్స అనంతర నొప్పి తగ్గడం, కొన్ని శస్త్రచికిత్సల్లో రక్తస్రావం తగ్గడం, వేగంగా కోలుకోవడం, రోజువారీ కార్యకలాపాలకు త్వరగా తిరిగి చేరుకోవడం, తగిన సందర్భాల్లో ఆసుపత్రిలో ఉండే సమయం తగ్గడం, క్లిష్టమైన శస్త్రచికిత్సల్లో మరింత ఖచ్చితత్వం కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు కలుగనున్నాయన్నారు.నేటి ఆధునిక శస్త్రచికిత్స అంటే కేవలం చిన్న కోతలకే పరిమితం కాదని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, అనుభవజ్ఞులైన సర్జన్ల నైపుణ్యం, రోగి సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ మెరుగైన వైద్య ఫలితాలను సాధించడమే దీని ప్రధాన లక్ష్యమన్నారు. యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్‌లో అధు లాపరోస్కోపిక్,రోబోటిక్ శస్త్రచికిత్సా విధానాలను అందుబాటులోకి తీసుకువస్తూ, క్లిష్టమైన జీర్ణకోశ సంబంధిత వ్యాధులకు ఆధునిక, సురక్షితమైన సమర్థవంతమైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆసుపత్రి మేనేజర్ శ్రీరాం సురేష్ పాల్గొన్నారు.



అటవీ భూమిలో అక్రమ మొరం తవ్వకాలు - వ్యక్తిపై కేసు నమోదు

ఇందల్వాయి నవంబర్ (ప్రజా జ్యోతి)17:



ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ పరిధిలోని యానంపల్లి బీట్ కంపార్ట్మెంట్ నంబర్ 377లో అక్రమంగా మొరం తవ్వకాలు చేపట్టిన వ్యక్తిపై అటవీశాఖ అధికారులు కేసు నమోదు చేశారు.ఫారెస్ట్ ఆఫీసర్ రవి మోహన్ భట్ ఆదేశాల మేరకు సెక్షన్ ఆఫీసర్ సురేందర్, యానంపల్లి బీట్ ఆఫీసర్ సతీష్‌తో కలిసి డిచ్‌పల్లి మండలం కోటపల్లి గ్రామ పరిధిలోని కంపార్ట్మెంట్ 377 అటవీ భూమిని పరిశీలించారు. ఈ తనిఖీల్లో శుద్ధిలం గ్రామానికి చెందిన బనగిరి శ్రీనివాస్ తండ్రి నారాయణ అటవీ భూమిలో అక్రమంగా మొరం తవ్వకాలు చేపట్టినట్లు గుర్తించారు. సుమారు 2.2 ఘనపు మీటర్ల మొరం తవ్వినట్లు, దాని విలువ దాదాపు రూ.2,996 ఉంటుందని అధికారులు గుర్తించారు.అటవీశాఖ నిబంధనలు, 1967 ప్రకారం సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి మోహన్ భట్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుమతులు లేకుండా అటవీ భూముల్లో తవ్వకాలు చేపట్టడం, భూములను చదును చేయడం, దున్నడం, అటవీ చెట్లను నరకడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రభుత్వ భూములు, అటవీ ప్రాంతాల్లో ఎలాంటి అక్రమ తవ్వకాలు, చెట్ల నరికివేతలు, భూకబ్జాలకు పాల్పడవద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని రవి మోహన్ భట్ స్పష్టం చేశారు.

వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలి.. - తహసీల్దార్‌కు వినతిపత్రం

ప్రజాజ్యోతి,ఏర్గట్ల:

మెదక్ జిల్లా నర్సాపూర్ వద్ద వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనపై విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం ఏర్గట్ల మండల శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. విగ్రహ ధ్వంసానికి పాల్పడిన దుండగులను వెంటనే గుర్తించి అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు మండల కేంద్రంలో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించడంతో పాటు, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ధ్వంసమైన విగ్రహం స్థానంలో అదే ప్రదేశంలో స్వామివారి విగ్రహాన్ని తిరిగి ప్రతిష్ఠించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ధార్మిక ప్రదేశాలకు తగిన భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల ధార్మిక మనోభావాలను దెబ్బతీసే ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని, ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం మండల అధ్యక్షుడు వడ్ల గంగాధర్, ఏర్గట్ల గ్రామ ఐక్య సంఘం అధ్యక్షుడు రాజారపు నరసయ్య, ఏర్గట్ల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చంద్రయ్య, గుండోజి శ్రీనివాస్, రాజారపు నరేష్, సజ్జనపు రవి, స్వాతి అనిల్, దొంతుల గంగా మోహన్, రాజారపు నరహరి, రాజారపు నరేందర్, పరికిపండ్ల నరేష్, ఆక్కునూరు వాసు, ఆక్కునూరు చిట్టి తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి చేతకాక.. ఆరోపణలతో పబ్బం గడుపుతారా?

సునీల్ కుమార్ రెడ్డిపై మండల బి ఆర్ఎస్ నాయకుల విమర్శలు

మూడేళ్లలోఇసుకపై ఉన్న శ్రద్ధ.... అభివృద్ధి పై ఏది?

కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని ఆరోపణ

ఇసుక రవాణాలో ట్రిప్పకు అదనంగా రూ.600 వసూళ్లు దేని కోసం?

అవినీతి చేస్తూ అభివృద్ధికి పాటుపడ్డ ప్రశాంత్ రెడ్డి పై విమర్శలా?

ప్రజాజ్యోతి -- ఏర్గట్ల, నవంబరు 17:

బాల్కొండ నియోజకవర్గంలో అభివృద్ధి చేయడం చేతకాక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఏర్గట్ల మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాజా పూర్ణానందం విమర్శించారు. మంగళవారం ఏర్గట్లలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బాధ్యుడు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వ్యక్తిగత విమర్శలు మానుకొని అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో బాల్కొండ నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో తాగునీరు, రహదారులు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా నియోజకవర్గానికి తీసుకొచ్చిన నిధులు, చేపట్టిన అభివృద్ధి పనులపై సునీల్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు పెద్దవాగు పరివాహక ప్రాంతాల్లోని బట్టాపూర్, తొర్తి గ్రామాల పరిధిలో ఇసుక రవాణా పేరుతో ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పుకు అదనంగా రూ.600 వరకు వసూలు చేస్తున్నారంటూ ఆరోపించారు. ఇసుక తవ్వకాలు, రవాణా, ధరల నిర్ణయంలో కొందరు కాంగ్రెస్ నాయకుల ప్రమేయం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వసూళ్ల వెనుక ఉన్న వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత విమర్శలు పక్కనపెట్టి గ్రామాల అభివృద్ధికి నిధులు తీసుకురావాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అత్యవసర సమయంలో అండగా.. సీఎం సహాయనిధి

6 లక్షల విలువ చేసే ఎల్.ఓ.సి లెటర్ అందజేసిన ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి

డిచ్ పల్లి, ప్రజా జ్యోతి

నిరుపేదలకు అత్యవసర సమయంలో కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిపేర్కొన్నారు.డిచ్ పల్లి మండలం మిట్టపల్లి తాండా గ్రామానికి చెందిన భూక్యా సిద్ధు అనారోగ్య సమస్యలతో.. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్ర చికిత్స నిమిత్తం రూ.6లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. దీంతో 6లక్షలకు సంబంధించి ఎల్.ఓ.సి లెటర్ ను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేశారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక సర్పంచ్ గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

టీఎన్జీవో సభ్యత్వ నమోదులో ఉద్యోగులందరూ పాల్గొనాలి

- ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) :

టీఎన్జీవో సభ్యత్వ నమోదులో ఉద్యోగులందరూ పాల్గొనాలని ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం టీఎన్జీవో భీంగల్ యూనిట్, ఎస్సారెస్పీ యూనిట్ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ లు హాజరై యూనిట్ ఉద్యోగుల సమస్యలపై చర్చించిన అనంతరం 2026-27 సం.నికి గాను టీఎన్జీవో సభ్యత్వాన్ని వివిధ శాఖల ఉద్యోగులకు అందజేసి టీఎన్జీవో సంఘం, సభ్యత్వం ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వానికి ఉద్యోగులకు వారధిగా నిలిచి ఉద్యోగుల సమస్యలను ఒకటిఒకటిగా పరిష్కరించుటలో టీఎన్జీవో కీలక పాత్ర వహిస్తున్న రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, హుస్సేనీలకు టీఎన్జీవో నిజాంబాద్ జిల్లా పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి, ఉద్యోగుల సమస్యలే ముఖ్యమని భావిస్తున్న టీఎన్జీవో సంఘం, ప్రతి ఉద్యోగికి నిరంతరం అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ సమావేశానికి టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్,టీఎన్జీవో భీశీగల్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు సృజన్ కుమార్, సాయికుమార్ గౌడ్ ,నిజామాబాద్ అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి, ఎస్సారెస్పీ యూనిట్ అధ్యక్షులు ప్రవీణ్ రాజ్, జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యం,జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, కుంట శ్రీనివాస్, టీఎన్జీవో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్,క్లాస్ 4 యూనియన్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్,ఇరు యూనిట్ కార్యవర్గ సభ్యులు రవి, నరేష్, నవీన్ ,జాన్ వెస్లీ,రియాజ్, నరేందర్ ,రవి, సామ్యూల్ వెస్లీ, ఆజాం,భూమయ్య, రాజారెడ్డి, వివిధ శాఖల ఉద్యోగులు, మహిళా ఉద్యోగ సోదరీమణులు హాజరై టీఎన్జీవో సభ్యత్వాన్ని స్వీకరించారు.



మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

జర్నలిస్టుల అర్హతలకు చట్టబద్ధమైన ప్రమాణాలు కల్పించాలి!

అర్హులైన పాత్రికేయులకే ఇళ్ల స్థలాలు కేటాయించాలి..

అక్రిడేషన్ దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరపాలి

మీడియా రంగంపై అధ్యయనానికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి: సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణారెడ్డి

ప్రజాజ్యోతి, బాల్కొండప్రతినిది (నిజామాబాద్):

రాష్ట్రంలో మీడియా రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులు, సామాజిక మాధ్యమాల విస్తరణ నేపథ్యంలో జర్నలిస్టుల గుర్తింపు, అర్హతలు, సంక్షేమ పథకాల అమలుపై సమగ్ర అధ్యయనం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం వెంటనే ప్రత్యేక మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన పలు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.ప్రస్తుతం జర్నలిజం రంగంలోకి అనేక వర్గాలు ప్రవేశిస్తున్నప్పటికీ, అసలైన జర్నలిస్టులు ఎవరు? వారి విద్యార్హతలు, వృత్తిపరమైన ప్రమాణాలు ఏమిటి? అనే అంశాలపై ప్రభుత్వానికి స్పష్టమైన విధానం లేదని విమర్శించారు. ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకానికి అక్రిడేషన్ కార్డును ప్రామాణికంగా పరిగణించడం వల్ల దాని విలువ తగ్గిపోయిందని, కొందరు నాన్ జర్నలిస్టులు సైతం అక్రిడేషన్ కార్డులు పొందుతున్నారని ఆరోపించారు. అక్రిడేషన్ ఉంటే ఇళ్ల స్థలాలు, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు లభిస్తాయనే ఉద్దేశంతో కొందరు జర్నలిజంతో సంబంధం లేనివారు కూడా ఈ వృత్తిలో ఉన్నట్లు చెలామణి అవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే రెండు, మూడు ప్రాంతాల్లో ఇళ్ల స్థలాల కేటాయింపుల్లో అనర్హులు లబ్ధి పొందినట్లు ఆరోపణలు ఉన్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో అర్హతల నిర్ధారణ లేకుండా ఇళ్ల స్థలాలు కేటాయించడం సమంజసం కాదన్నారు. ఏళ్ల తరబడి జర్నలిజాన్నే నమ్ముకుని క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న నిజమైన పాత్రికేయులకు ఇప్పటికీ ఇళ్ల స్థలాలు దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల సంఖ్య, వారి విద్యార్హతలు, పనిచేస్తున్న మీడియా సంస్థలు, గతంలో ఇళ్ల స్థలాలు పొందారా లేదా, మీడియా సంస్థల నిర్వహణ బాధ్యతలు చేపడుతున్న వారి అర్హతలు తదితర అంశాలపై ప్రభుత్వం సమగ్ర వివరాలు సేకరించాలని సూచించారు. మీడియా కమిషన్ ద్వారా జర్నలిస్టుల అర్హతలకు స్పష్టమైన ప్రమాణాలు రూపొందించి, వాటికి చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఈ విషయంలో స్పష్టత వచ్చే వరకు ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం పేరుతో తీసుకునే నిర్ణయాలు అనర్హులకు ప్రయోజనం చేకూర్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మీడియా రంగంలో వస్తున్న మార్పులపై అధ్యయనం చేయాలనే డిమాండ్ మేధావులు, జర్నలిస్టు సంఘాలు, సీనియర్ పాత్రికేయుల నుంచి వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. ఈ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు, మేధావులు, రాజకీయ నాయకుల మద్దతు కూడగట్టి అర్హులైన పాత్రికేయులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని మానసాని కృష్ణారెడ్డి స్పష్టం చేశారు.



రెండో రోజూ ఉత్సాహంగా కొనసాగుతున్న ఉమ్మడి మండలాల అంతర్ పాఠశాలల క్రీడోత్సవాలు

ముప్కాల్, ప్రజాజోతి నవంబర్ 17

ముప్కాల్,బాల్కొండ మండలాల ఉమ్మడి అంతర్ పాఠశాలల క్రీడోత్సవాలు రెండో రోజు మంగళవారం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు వివిధ క్రీడా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. క్రీడా మైదానాలు విద్యార్థుల కేరింతలు, ఉత్సాహంతో సందడిగా మారాయి. గెలుపోటములను పక్కనపెట్టి క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొంటూ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను నిర్వాహకులు అభినందించారు.క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.



ఆపద సమయంలో అండగా సీఎం సహాయనిధి

- 10 లక్షల విలువ చేసే ఎల్.ఓ.సి లెటర్ అందజేసిన ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి

ధర్పల్లి, ప్రజా జ్యోతి

నిరుపేదలకు అత్యవసర సమయంలో కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిపేర్కొన్నారు.ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామానికి చెందిన తలారి రాములుఅనారోగ్య సమస్యలతో.. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్ర చికిత్స నిమిత్తం రూ.10 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. దీంతో 10లక్షలకు సంబంధించి ఎల్.ఓ.సి లెటర్ ను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేశారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్ రాజు, మనోహర్ రెడ్డి, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు శ్రీనివాస్, భగవాన్, మంగిత్య నాయక్, గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.



ఇందల్వాయి కట్టకింది పొలాలకు సాగునీరు విడుదల చేయాలి: ఇరిగేషన్ అధికారికి వీడీసీ వినతి

ఇందల్వాయి, నవంబర్ 17,(ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని ?ఇందల్వాయి గ్రామంలో కట్టకింది పొలాలకు సాగునీరు విడుదల చేయాలని కోరుతూ గ్రామ వీడీసీ సభ్యులు నిజామాబాద్‌లో ఇరిగేషన్ శాఖ డీఈవోను కలిశారు. గ్రామ రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి అవసరాలను అధికారికి వివరించి, తక్షణమే నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.అయితే, ప్రస్తుతం నీటి విడుదలకు అనుమతి లేదని ఇరిగేషన్ అధికారి స్పష్టం చేసినట్లు వీడీసీ సభ్యులు తెలిపారు. తమ అనుమతి లేకుండా ఎవరైనా అనధికారికంగా నీటిని విడుదల చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని, వీడీసీపై కేసులు నమోదు చేసే అవకాశం ఉందని అధికారి హెచ్చరించినట్లు పేర్కొన్నారు.?దీనిపై వీడీసీ చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ.. రైతుల ప్రయోజనాల దృష్ట్యా తామంతా కలిసి అధికారిని కలిశామని, కానీ నీటి విడుదలకు నిరాకరించడమే కాకుండా కేసులు పెడతామని చెప్పారని వెల్లడించారు. పంటల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉన్నతాధికారులు స్పందించి సాగునీటి సమస్యకు తగిన పరిష్కారం చూపాలని గ్రామ రైతులు కోరుతున్నారు.



విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి

- కామారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ షకీల్ మహమూద్

- సాలారే మిల్లత్ ఎడ్యుకేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

ఎల్లారెడ్డి, నవంబర్ -17(ప్రజా జ్యోతి)

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని కామారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ షకీల్ మహమూద్ అన్నారు.మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎంఐఎం ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి 2005 నుండి ఎఐఎంఐఎం వ్యవస్థాపక అధ్యక్షుడు సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ ఉర్దూ మీడియం విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ మెటీరియల్‌ను అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని పేద విద్యార్థులు చదువుకోవడానికి వీలుగా, అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించేందుకు ఈ మెటీరియల్స్ ఉపయోగపడుతున్నాయన్నారు.విద్యార్థులందరూ శ్రద్ధగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. చదువుకు వయసుతో సంబంధం లేదని, విద్యార్థులు ఒక సబ్జెక్టును ఎంచుకుని దానిపై పట్టు సాధించాలన్నారు. ఉర్దూ మీడియం విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, వారి ఉన్నత చదువులకు ఎంఐఎం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ప్రతిభావంతుల కోసం నిర్వహించే యూపీఎస్సీ పరీక్షలు గానీ, రాష్ట్ర పరీక్షలు గానీ ఉర్దూలో కూడా నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తల్లిదండ్రులు, పెద్దల ఆశీర్వాదం ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చన్నారు.అనంతరం ఎల్లారెడ్డి ఎంఐఎం అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ, సాలారే మిల్లత్ ఎడ్యుకేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో అందిస్తున్న ఆల్ ఇన్ వన్ మెటీరియల్ ద్వారా విద్యార్థులు చదువుకుని అధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించాలన్నారు.అనంతరం పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు కె. లింగమూర్తి మాట్లాడుతూ, విద్యార్థుల చదువు కోసం ఇలాంటి పుస్తకాలు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆల్ ఇన్ వన్ మెటీరియల్ విద్యార్థులకు పరీక్షల్లో ఎంతో ఉపయోగపడుతుందని, విద్యార్థులు దీన్ని సద్వినియోగం



చేసుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ తోడుగా ఉంటారని, పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు అనంతరం స్థానిక నాయకులతో కలిసి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ మెటీరియల్ అందించారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ షఫీ నిజామి, కలీముద్దీన్, మహమ్మద్ ఫరూక్, మహమ్మద్ సుమేరుద్దీన్, మహమ్మద్ ఇర్ఫాన్, ఎంఐఎం కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోమాతను పూజించే భూమి పావనం

- గోపాష్టమి వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) :

సనాతన ధర్మంలో గోమాతను, స్త్రీని పూజించే భూమి పావనమవుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. గోశాల కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని గోపాల్ బాగ్ లో గోపాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హిందూ ధర్మంలో గోమాతకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. గోమాతను పూజిస్తే ముక్కోటి దేవతలను పూజించిన పుణ్యం వస్తుందన్నారు. ఇందూరు గోశాలకు దక్షిణ భారతదేశంలోనే పేరు ప్రతిష్టలు ఉన్నాయన్నారు. ఈ గోశాలకు సుమారు వందేళ్ల చరిత్ర ఉందన్నారు. భవిష్యత్తులో గోశాలకు ఎటువంటి అవసరం ఉన్నా..తాను ముందుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గోశాల కమిటీ అధ్యక్షులు పవన్ కేడియా, ట్రస్ట్ అధ్యక్షులు కైలాష్ గోయెంకా, కార్యదర్శులు మాస్టర్ శంకర్, కమల్ ఇనాని, కోశాధికారి ధన్వాల్ శ్రీనివాస్, సీనియర్ ట్రస్ట్ మెంబర్ ప్రదీప్ జై భీమానీ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మోటూరి దయానంద్ గుప్త, ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజు, రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి ధన్ పాల్ దత్తు బిజెపి సీనియర్ నాయకులు ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్పెషల్ ఫండ్ కేటాయిస్తే మరింత అభివృద్ధి

- రోడ్డు పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) :

రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఫండ్ కేటాయిస్తే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరుగుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పష్టం చేశారు. నగరంలోని 8వ డివిజన్ లో గల సీతారాంనగర్ కాలనీ బంగారు మైసమ్మ ఆలయం సమీపంలో నిర్మించే రోడ్డు పనులకు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్ లో కేటాయించిన 20 లక్షల నిధులతో ప్రతి డివిజన్లో పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. అలాగే కొన్ని డివిజన్లో కోటి రూపాయల పనులు కూడా ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా స్పెషల్ ఫండ్ కేటాయించలేదని చెప్పారు. మూడేళ్ళయినా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. నగరంలో కొన్ని డివిజన్ లలో నూతన కాలనీలు ఏర్పడుతున్నాయని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, కార్పొరేటర్ మఠం పవన్, కాలనీ పెద్దలు కిషన్, శ్రీనివాస్, విశ్వ సాయి, శివశంకర్, లింగాల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వడ్డీతో సహా అప్పు చెల్లించిన వేధిస్తున్నారు

బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 17:

బాల్కొండ మండల కేంద్రంలోని వెన్నెల్ (బి) గ్రామంలో అప్పుగా తీసుకున్న సొమ్మును వడ్డీతో సహా చెల్లించిన వేధిస్తున్నారని బాల్కొండ మండలం వన్నెల్(బి) గ్రామ నికి చెందిన మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆర్మూర్ కు చెందిన ఎరుకల గంగా గీతా వద్ద నుండి 30 వేల రూపాయలు అవసరము నిమిత్తం తీసుకొని అసలు తో సహా 20 వేలు నగదు రూపంలో వడ్డీ చెల్లించామని అయినా డబ్బులు ముట్టలేవు అని చెప్పి ఫోన్ పే లో 50 వేలు, అల్లుడు ఫోన్ నుంచి మరో 60 వేలు చెల్లించమని మొత్తం లక్ష 60 వేలు చెల్లించిన ఇంకా ఇవ్వమని వేధిస్తున్నారని బాధితులు మహబూబాబి, నసీమా లు మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు. వారు బాల్కొండలో పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఇంకా డబ్బులు చెల్లించాలని ఇంటికి వచ్చి రచ్చ చేస్తున్నారని,తనకున్న రెండేళ్ల బాబును తీసుకుపోతామని భయపెడుతున్నారని అన్నారు. తమకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకుంటున్నారు.



వానాకాలం 2026-27 ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (ప్రజాజ్యోతి)

సమావేశం వానాకాలం (ఖరీఫ్) 2026-27 సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని, ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లను సకాలంలో పూర్తి చేసేలా సమన్వయంతో పనిచేయాలని, కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.అలాగే, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా పౌర సరఫరాల అధికారి జిల్లా మేనేజర్ స్టేట్ వారేహౌజ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

బాల్కొండ,(ప్రజా జ్యోతి) నవంబర్17:

బాల్కొండ మండలం కిసాన్ నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను మంగళవారం సర్పంచ్ రామరాజు గౌడ్ పంపిణీ చేశారు.కొత్తపల్లి గ్రామానికి చెందిన దాత క్రాంతి కుమార్ 50 మంది విద్యార్థులకు క్రీడ దుస్తులను సమకూర్చారు. ఉప సర్పంచ్ స్వామి, ప్రధానోపాధ్యాయుడు రాజేష్,విద్యా కమిటీ మాజీ అధ్యక్షుడు షేక్ రహీముద్దీన్, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు మనోహర్, వార్డ్ మెంబర్ మోతి రామ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



బాలుర జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన

ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

ఆర్మూర్, (ప్రజా జ్యోతి) నవంబర్ 17 :

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలుర జూనియర్ కళాశాల హాస్టల్ ను ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా భోజన వసతి మరియు నాణ్యత గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది అలాగే స్వయంగా భోజనం చేసి రుచి నాణ్యత తెలుసుకోవడం జరిగింది భోజన బిల్లులు మరియు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను అడిగి తెలుసుకోవడం జరిగింది . పిల్లలని సొంత పిల్లలిగా భావించి బోధన మరియు వసతి కల్పించాలని ఈరోజు గురుకులాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని అలాగే పక్కన నిర్మితమవుతున్న ఏటీసీ భవన పనులను చూడడం జరిగింది .ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, కలిగోడు గంగాధర్, వివేక్, ఉదయ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద కొడప్‌గల్‌లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

- ఎస్సీ సామాజిక వర్గ ప్రజల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి విజ్ఞప్తి -- ఎమ్మెల్యే సానుకూల స్పందన

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 17: (ప్రజాజ్యోతి) :

పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలో ఎస్సీ సామాజిక వర్గ ప్రజల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరుతూ జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతారావు గారికి స్థానిక నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు వివాహాలు, శుభకార్యాలు, సమావేశాలు, ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ప్రత్యేకంగా కమ్యూనిటీ హాల్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తే పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.వారి విజ్ఞప్తిపై ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు గారు సానుకూలంగా స్పందించి, కమ్యూనిటీ హాల్ నిర్మాణం విషయాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు జి. శ్రీనివాస్, స్థానిక నాయకులు శంకర్, మారుతి,కృష్ణ, రాజు, నాగభూషణం, విఠల్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు.





పేకాట ఆడుతున్న 9మంది పై కేసు నమోదు

బాల్కొండ,(ప్రజా జ్యోతి) నవంబర్ 17:

బాల్కొండ మండల కేంద్రంలోని బాల్కొండ గ్రామంలో బాల్కొండ ఎస్సై అర్పత్ మరియు పోలీస్ సిబ్బంది నమ్మదగిన సమాచారం మేరకు బాల్కొండ ఊర చెరువు దగ్గర పేకాట ఆడుతున్నారని, సమాచారం మేరకు నేను మరియు మా పోలీస్ పార్టీ వెళ్లి తనిఖీ చేయగా 9మంది పేకాట ఆడుతూ కనిపించారు అట్టి వారి దగ్గర 7880 రూపాయలు మరియు ఆరు సెల్ ఫోన్లు ఐదు బైకులు సీజ్ చేయడం జరిగినది పేకాట అనేది జీవితాలను చిన్నభిన్నం చేసే చెడు అలవాటు కావున దయచేసి ఎవరు కూడా పేకాట వైపు వెళ్లకూడదు పేకాట ఒకవేళ ఎవరైనా ఆడినచో వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకున్న బడును.

రైతులు వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

- మండల వ్యవసాయ అధికారి శోభ

ఎల్లారెడ్డి, నవంబర్ -17(ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డి మండలంలోని జంగమయిపల్లి గ్రామంలో యాసంగిలో వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శోభ అన్నారు. మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల వలన బోరు బావులు, చెరువులు ఎండిపోయే ప్రమాదం ఉందని, కాబట్టి రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలైన పెసర, మినుము, కంది, జొన్నలు, పొద్దుతిరుగుడు మొదలైన పంటలు వేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా తక్కువ నీరు ఉన్న బోరు బావుల వద్ద కూరగాయలు కూడా సాగు చేసుకోవచ్చని సూచించారు.ఏఈఓ రాజా గౌడ్ మాట్లాడుతూ ఖేత్ బచావో అభియాన్ లో భాగంగా రైతులు నేల సంరక్షణ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఇంకుడు గుంతల తవ్వకాలు, సోక్ పిట్, పశువుల మేతకు సంబంధించి గడ్డి పెంపకం మొదలైన వాటి గురించి వివరించారు.హిందూస్తాన్ యూనిలివర్ కంపెనీ మేనేజర్ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆయిల్ పామ్ చెట్ల పెంపకం చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగమయిపల్లి గ్రామ సర్పంచ్ రాములు, మత్మల్ సొసైటి సి.ఇ.ఓ పవన్ కుమార్, రాములు, ప్రవీణ్, పౌలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



ప్రభుత్వ బాలుర వసతి గృహంలో వైద్య శిబిరం

ప్రజా జ్యోతి,లింగంపేట్ నంబర్ 17

లింగంపేట్ లో గల విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా లింగంపేట మండలంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో మంగళవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ హేమబిందు విద్యార్థులకు ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు.శీతాకాలంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు.విద్యార్థులు ఆరోగ్య నియమాలను పాటిస్తూ పరిశుభ్రమైన వాతావరణంలో ఉండాలని వైద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్డు భద్రతపై అవగాహన

- హెల్మెట్లు అందజేసిన ట్రాఫిక్ ఎస్ఐ చంద్రశేఖర్ గౌడ్

- 33 జిల్లాల్లో 33 రోజుల పాటు రోడ్ సేఫ్టీ యాత్ర

- అరుణ్ బత్తులకు ఘన స్వాగతం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (ప్రజాజ్యోతి)

రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా హైదరాబాద్‌కు చెందిన రోడ్ వారియర్ తెలంగాణ మిషన్ చేపట్టిన 33 జిల్లాల్లో 33 రోజుల ప్రయాణం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా యాత్రను చేపట్టిన అరుణ్ బత్తుల మంగళవారం కామారెడ్డికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ చంద్రశేఖర్ గౌడ్ ఆయనకు ఆహ్వానం పలికి రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నిజాంసాగర్ చౌరస్తా వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రాణాల కంటే ప్రయాణం ముఖ్యం కాదని సూచించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు మర్యాదపూర్వకంగా హెల్మెట్లు అందజేశారు. అంతేకాకుండా గులాబీ పువ్వులు అందిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, కుటుంబ సభ్యుల కోసం క్షేమంగా ఇంటికి చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని ఎస్ఐ చంద్రశేఖర్ గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొని వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.



మహిళల గైనకాలజీ చికిత్సల్లో రోబోటిక్ సర్జరీతో మెరుగైన ఫలితాలు

- చిన్న కోతలు - తక్కువ రక్తస్రావం - త్వరితగతిన కోలుకునే అవకాశం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (ప్రజాజ్యోతి)



మహిళల్లో ఎదురయ్యే గైనకాలజీ సమస్యల చికిత్సలో ఆధునిక వైద్య సాంకేతికతతో కూడిన రోబోటిక్ శస్త్రచికిత్సలు కీలకపాత్ర పోషిస్తున్నాయని యశోద హాస్పిటల్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్ విక్రమ్ బైరి తెలిపారు. ఆధునిక రోబోటిక్ సర్జరీ విధానాలతో తక్కువ కోతల ద్వారా అత్యంత కచ్చితత్వంతో శస్త్రచికిత్సలు నిర్వహించే అవకాశం ఉందని వివరించారు. మంగళవారం కామారెడ్డిలో యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గైనకాలజీ సంబంధిత సమస్యలకు చికిత్స అందించడంలో రోబోటిక్ సర్జరీ ఆధునిక వైద్య విధానంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అత్యాధునిక పరికరాలు, హైడెఫినిషన్ త్రీడీ కెమెరా సాంకేతికత సహాయంతో వైద్యులు శరీరంలోని అంతర్గత భాగాలను స్పష్టంగా పరిశీలిస్తూ అత్యంత కచ్చితత్వంతో శస్త్రచికిత్సలు చేయగలరన్నారు. ఆపరేషన్ థియేటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కన్సోల్ ద్వారా వైద్యులే రోబోటిక్ పరికరాలను నియంత్రిస్తారని, రోబోట్ తనంతట తానుగా శస్త్రచికిత్స చేయదని స్పష్టం చేశారు. అవసరమైన సందర్భాల్లో గర్భాశయాన్ని తొలగించే శస్త్రచికిత్సలు సహా పలు గైనకాలజీ చికిత్సల్లో ఈ సాంకేతికత ఉపయోగపడుతుందని తెలిపారు. రోబోటిక్ శస్త్రచికిత్సలో చిన్న కోతలు ఉండటం వల్ల రక్తస్రావం, శస్త్రచికిత్స అనంతర నొప్పి తగ్గే అవకాశం ఉంటుందని, ఆసుపత్రిలో ఉండాల్సిన సమయం కూడా తగ్గి రోగులు త్వరగా కోలుకునేందుకు దోహదపడుతుందని వివరించారు. అయితే ప్రతి మహిళకు రోబోటిక్ శస్త్రచికిత్స అవసరం లేదని డాక్టర్ విక్రమ్ బైరి స్పష్టం చేశారు. వ్యాధి తీవ్రత, రోగి ఆరోగ్య పరిస్థితులు, గతంలో చేయించుకున్న శస్త్రచికిత్సలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని తగిన చికిత్సా విధానాన్ని వైద్యులు నిర్ణయిస్తారని చెప్పారు. రోబోటిక్ శస్త్రచికిత్సల ప్రయోజనాలు, పరిమితులు, ఖర్చులు, అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ చికిత్సా విధానాలపై పూర్తిస్థాయిలో అవగాహన పొందిన అనంతరం వైద్యుల సలహా మేరకు నిర్ణయం తీసుకోవాలని మహిళలకు సూచించారు. ఈ మీడియా సమావేశంలో యశోద హాస్పిటల్ మేనేజర్ శ్రీనివాస చారి పాల్గొన్నారు.

ఉత్తర శబరిమల అయ్యప్ప ఆలయంలో ఘనంగా 35 మంది స్వాముల మాలధారణ

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 17

లింగంపేట్ మండల కేంద్రంలోని ఉత్తర శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. ఆలయ ధర్మకర్త సంగన్నగారి రవిగౌడ్ ఆధ్వర్యంలో, గురు స్వామి చంద్రమౌళి సమక్షంలో సుమారు 35 మంది అయ్యప్ప భక్తులు భక్తిశ్రద్ధలతో మాలధారణ చేశారుఈ సందర్భంగా అయ్యప్ప స్వామి నామస్మరణల మధ్య స్వాములు మాలధారణ చేసి మండల దీక్షను స్వీకరించారు. ఆలయ ప్రాంగణం అయ్యప్ప నామస్మరణలతో మార్మోగింది.దీక్ష చేపట్టిన స్వాములు మండల కాలం పాటు నియమ నిష్ఠలతో, భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామిని ఆరాధిస్తూ దీక్షను కొనసాగించాలని సంకల్పించారు. ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో అత్యంత భక్తిపూర్వకంగా సాగింది.



అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ పత్రాలు అందజేత

- సర్పంచ్ మంగి గోవిందు నాయక్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (ప్రజాజ్యోతి)

రామారెడ్డి మండలంకన్నాపూర్ తండా గ్రామానికి చెందిన ఏడుగురు అర్హులైన లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ పింఛన్ మంజూరు పత్రాలను తన చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా పింఛన్లు పొందిన లబ్ధిదారులు ఎమ్మెల్యే చేతుల మీదుగా పత్రాలు అందుకోవడంతో సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ల పత్రాల పంపిణీలో భాగస్వాములయ్యారు. గ్రామ సర్పంచ్ మంగి గోవింద్ నాయక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కన్నాపూర్ తండా గ్రామ ప్రజల తరఫున, పింఛన్లు పొందిన లబ్ధిదారుల తరఫున ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అర్హులైన పేదలకు పింఛన్లు అందించడం ద్వారా వారికి ఆర్థిక భరోసా కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.పింఛన్లు మంజూరై తమకు అందడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.





ఆక్రమణకు గురైన 25 ఎకరాల అటవీ భూమి స్వాధీనం

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 17

లింగంపేట్ మండలంలోని అటవీ భూముల పరిరక్షణలో భాగంగా ఆక్రమణకు గురైన 25 ఎకరాల అటవీ భూమిని అటవీశాఖ అధికారులు స్వాధీనంచేసుకున్నారు.ఎల్లారెడ్డి రేంజ్ పరిధిలోని బొల్లారం సెక్షన్‌లో గల కంపార్ట్‌మెంట్ నంబర్ 731లో ఈ భూమి ఆక్రమణకు గురైనట్లు గుర్తించిన అధికారులు, అటవీ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జేసీబీ సహాయంతో కందకాలు తవ్వించి భూమి చుట్టూ రక్షణ చర్యలు చేపట్టారు.ఈ విషయాన్ని బొల్లారం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సయ్యద్ అశ్వక్ వెల్లడించారు. అటవీ భూములను ఆక్రమణలకు గురికాకుండా కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు శ్రీనివాస్, శారద, సవ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రి ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన

- ఏఐటియుసి అనుబంధ సంగం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (ప్రజాజ్యోతి)

ఏఐటియుసి అనుబంధ సంఘం మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కళ్లకు నల్లబ్యాడ్జీలతో కట్టుకొని నిరసన తెలిపిన ఆసుపత్రి కార్మికులు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పి బాలరాజు మరియు మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరియు వైద్య విధాన పరిషత్ కమిషనర్ స్పందించకపోవడం సూచనీయమని అన్నారు. టెండర్ల ప్రక్రియ అయిపోయిందా నాలుగు సంవత్సరాలుగా వేతనాలు పెంచకుండా 15600 పిఎఫ్ ఈఎస్ఐ పోగా కార్మికునికి 11000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని మిగతా రూపాయలు కాంట్రాక్టర్ లు చేతిలోకి వెళ్ళిపోతున్నాయని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి కార్మికులకి వేతనాలు సుప్రీంకోర్టు జీవో ప్రకారం కనీస వేతనం 26వేల రూపాయలు ఈఎస్ఐ పిఎఫ్ ను పగడ్బందీగా అమలు చేయాలని వారన్నారు ఇప్పటికైనా పెరిగిన ధరలకు అనుగుణంగా నాలుగు సంవత్సరాలుగా ఎలాంటి వేతనాలు పెంచలేదని ఇప్పటి ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని కార్మికులను కాంటాక్ట్ కార్మికులు కాకుండా ఔట్సోర్సింగ్ కార్మికులుగా గుర్తించాలని వారన్నారు. లేని యెడలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారన్నారూ. నల్ల బట్టలతో కండ్లకు కట్టుకొని వినుత నిరసన ప్రభుత్వము కళ్ళు తెరుస్తలేదని కార్మికులను పట్టించుకోవడంలేదని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బాలరాజ్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మరియు మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎల్ దశరథ్ ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎం ప్రవీణ్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాస్ జిల్లా నాయకులు ఎండి రఫిక్ సునీత పద్మ రజిత సావిత్రి కవిత వెంకటమ్మ పర్వీనా బేగం సుగుణ అఖిల శ్యామల ఏ రాజు నరసింహులు మమత దశరథ్ బాలరాజ్ నాని అజయ్ బీ లక్ష్మి సిహెచ్ పద్మ భాగ్యలక్ష్మి లావణ్య రాజలక్ష్మి కనక లక్ష్మి సంతోష్ అజయ్ సతీష్ స్రవంతి జమున బాబు గణేష్ గంగాధర్ శ్యామల దయాకర్ అర్జున్ ఈ కార్యక్రమంలో ఆస్పత్రి పేషంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ శానిటేషన్ కార్మికులు పాల్గొని ధర్నా నిర్వహించి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పకడ్బందీ

జిల్లాలోని ప్రతి అర్హత కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించేలా చర్యలు

గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాల నిర్వహణ

నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు నమోదు ప్రక్రియ

అర్హులైన ప్రతి కుటుంబం పథకంలో నమోదు చేసుకునేలా విస్తృత ప్రచారం

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (ప్రజాజ్యోతి)

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబాన్ని గుర్తించి, ఎవరూ మిగిలిపోకుండా బీమా నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుపై ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు, మండల గణాంక అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పథకం విధివిధానాలు, ఆన్‌లైన్ దరఖాస్తు నమోదు ప్రక్రియపై కలెక్టర్ సమగ్రంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి అర్హ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన ఒకరికి మాత్రమే బీమా వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీ ఆధారంగా అర్హతను నిర్ధారించనున్నట్లు తెలిపారు. 1967 నవంబర్ 19 నుంచి 2008 నవంబర్ 18 మధ్య జన్మించిన వారు ఈ పథకానికి అర్హులని వివరించారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అర్హులైన కుటుంబాల నమోదు ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 25 మండలాల పరిధిలో ఉన్న 532 గ్రామ పంచాయతీలతో పాటు ఎల్లారెడ్డి, బిచ్కుంద, బాన్సువాడ, కామారెడ్డి మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి వార్డులో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సెలవు దినాలు మినహా ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పథకం నమోదు ప్రక్రియలో రేషన్ కార్డు నంబరునే దరఖాస్తు నంబరుగా పరిగణించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు లేని కుటుంబాలకు ప్రభుత్వం



నిర్దేశించిన ప్రత్యేక కోడ్ ఆధారంగా గుర్తింపు సంఖ్య కేటాయించి నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. రేషన్ కార్డులో ఈ-కేవైసీ పెండింగ్‌లో ఉన్న కుటుంబాలు సంబంధిత రేషన్ షాపులో వెంటనే ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు.బీమా పొందే వ్యక్తి శిబిరానికి స్వయంగా హాజరై తన వివరాలు, నామినీల వివరాలను అందించడంతో పాటు దరఖాస్తుపై సంతకం చేయడం తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇతరుల ద్వారా తీసుకువచ్చిన లేదా వేరే చోట సంతకం చేసిన దరఖాస్తులను స్వీకరించరాదని అధికారులకు సూచించారు. దరఖాస్తుదారుడు తన ఆధార్ కార్డు ప్రతితో పాటు మొబైల్ నంబరును అందించాల్సి ఉంటుందని తెలిపారు.కుటుంబ సభ్యుల్లో ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా పేర్కొన్న సందర్భంలో ప్రతి నామినీకి కేటాయించే వాటాను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుపై సంతకం తీసుకునే ముందే నామినీ వివరాలు, వారికి కేటాయించిన వాటాల వివరాలను దరఖాస్తుదారునికి చదివి వివరించాలని అధికారులకు సూచించారు.ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలును అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని, జిల్లాలోని ప్రతి అర్హ కుటుంబానికి ఈ పథకం ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో సీపీఓ రఘునందన్, డీఆర్‌డీఓ దామోదర్ రెడ్డి, సీఈఓ చందర్, ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి, డీఎస్ఓ వెంకటేష్, డీఎం శ్రీకాంత్, సంబంధిత జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

కాలభైరవ స్వామి ఆలయంలో సింధూర పూజలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (ప్రజా జ్యోతి)

రామాడి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా స్వామివారికి సింధూర పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క పూజలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. తదుపరి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో ప్రభు రామచంద్రం గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, వంశీకృష్ణ శర్మ ,ఆలయ సేవకులు నాగరాజు భరత్, శాంతారావు, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతల శంకర్, అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



తిరుమలపూర్ గోశాలకు వరి గడ్డి విరాళం చేసిన ఎల్లారం భాగయ్య

బాన్సువాడ, నవంబర్ 17 (ప్రజాజ్యోతి):

గోసేవే దైవసేవ అనే సంకల్పంతో తిరుమలపూర్ గ్రామంలోని గోశాలలోని గోమాతలకు వరి గడ్డి మోపులను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారం భాగయ్య ముందుండి గోసేవకు శ్రీకారం చుట్టగా, వడ్ల సాయిలు, మొండి చిన్న సాయిలు సైతం తమ వంతు సహకారం అందించి గోమాతల పోషణకు చేయూతనిచ్చారు. ముగ్గురూ గోసేవలో భాగస్వాములై సేవాభావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎల్లారం భాగయ్య మాట్లాడుతూ.. గోమాతలకు మేత అందించడం ఎంతో ఆనందం, ఆత్మసంతృప్తిని కలిగించిందన్నారు. గోమాతల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి, గోశాలలకు తమకు తోచినంత సహాయం అందించాలని కోరారు. గోరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



35వ వార్డులో 15 మందికి చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

కామారెడ్డి రూరల్ నవంబర్ 17 ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన చేయూత పింఛన్ల మంజూరు ధ్రువీకరణ పత్రాలను కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 35వ వార్డు దేవునిపల్లిలో 15 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బోజన్న గారి వినోద్ రాజు పాటిల్ లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం ద్వారా వారికి ఆర్థిక భరోసా కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ గౌస్ పాల్గొన్నారు.



నేడు చేయూత పెన్షన్ల పంపిణీ

కామారెడ్డి మండలానికి 281 పెన్షన్లు మంజూరు

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ చేతుల మీదుగా పంపిణీ

కామారెడ్డి రూరల్, నవంబర్ 17 (ప్రజాజ్యోతి)



కామారెడ్డి మండల ప్రజలకు ప్రభుత్వం శుభవార్త అందించింది. మండల పరిధిలో నూతనంగా మొత్తం 281 చేయూత పెన్షన్లు మంజూరయ్యాయని కామారెడ్డి ఎంపీడీవో హెప్సీబా రాణి తెలిపారు. ఈ పెన్షన్ల మంజూరు పత్రాలను బుధవారం (నవంబర్ 18) సాయంత్రం 5 గంటలకు కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా లబ్ధిదారులకు చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ, ఎంపీడీవోతో పాటు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులు కార్యక్రమానికి హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు.

తండా నుంచి జాతీయ స్థాయికి వాలీబాల్‌లో రాంచరణ్ సత్తా.. తెలంగాణ జట్టుకు ఎంపిక

పేదరికాన్ని అధిగమించి షిరిడీ పోటీలకు సిద్ధం

గాంధారి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి)



మారుమూల గిరిజన తండా నుంచి జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికై ఓ విద్యార్థి అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. పేదరికం, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి పట్టుదలతో సాధన చేసి వాలీబాల్‌లో ప్రతిభ చాటుతున్నాడు గాంధారి మండలం పేట్‌సంగం పరిధిలోని గుడివెనుక తండాకు చెందిన రాంచరణ్.మూడ్ జైరాం, విజయల దంపతుల ముగ్గురు సంతానంలో చిన్నవాడైన రాంచరణ్ పేట్‌సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. ఆరో తరగతి నుంచే పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు, వాలీబాల్ కోచ్ లక్ష్మణ్ రాథోడ్ వద్ద శిక్షణ పొందుతున్నాడు. సరైన క్రీడా వసతులు లేకపోయినా లక్ష్యాన్ని వీడకుండా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం కఠోర సాధన చేశాడు.ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా దౌల్తాబాద్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-14 ఎస్‌జీఎఫ్ వాలీబాల్ పోటీల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టు తరఫున రాంచరణ్ ప్రతిభ కనబరిచాడు. జట్టు ద్వితీయ స్థానం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో తెలంగాణ రాష్ట్ర అండర్-14 వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యాడు.మహారాష్ట్రలోని షిరిడీలో ఈ నెల 23 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్న ఎస్‌జీఎఫ్ఐ జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో రాంచరణ్ తెలంగాణ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనున్నాడు. గిరిజన తండాకు చెందిన ఓ నిరుపేద కుటుంబ విద్యార్థి జాతీయ స్థాయికి ఎదగడం స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.మారుమూల ప్రాంతాల్లోనూ ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని రాంచరణ్ విజయం మరోసారి చాటిచెప్పరు . తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ లక్ష్మణ్ రాథోడ్ మార్గదర్శకత్వం, పాఠశాల సహకారంతో ఈ స్థాయికి చేరుకున్నాడు. జాతీయ పోటీల్లోనూ సత్తా చాటి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయ బృందం, గ్రామాల సర్పంచులు, యువకులు, క్రీడాకారులు ఆకాంక్షిస్తూ రాంచరణ్‌కు అభినందనలు తెలిపారు.

గిరిజన విద్యార్థుల ప్రతిభకు కలెక్టర్ ప్రశంసలు

నీట్‌లో నవీన్ సత్తా.. సైన్స్‌లో సంతోష్ రాష్ట్రస్థాయి టాపర్

గాంధారి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి)

గిరిజన విద్యార్థులు చదువులోనూ రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు. గాంధారి మండల కేంద్రం లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల (ఈఎంఆర్ఎస్) విద్యార్థులు సాధించిన విజయాలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. పాఠశాలకు చెందిన కె. నవీన్ నీట్-2026లో అర్హత సాధించి సిద్దిపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సంపాదించగా, ఎల్. సంతోష్ సైన్స్ విభాగంలో తెలంగాణ రాష్ట్రస్థాయి ఈఎంఆర్ఎస్ టాపర్‌గా నిలిచాడు. అంతేకాకుండా వీరిద్దరికీ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసే అరుదైన అవకాశం లభించింది.ఈ నేపథ్యంలో కె. నవీన్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నవీన్‌ను అభినందించి, అతడి విజయాన్ని ప్రశంసించారు. గిరిజన విద్యార్థుల్లో విద్యా ప్రతిభను వెలికితీసేందుకు ఏకలవ్య పాఠశాలలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీసీఓ శ్రీనివాస్ స్వామి, నాగిరెడ్డిపేట గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ అమర్ సింగ్, గాంధారి ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్ రవీంద్ర కుమార్, టీజీటీ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు గోపాల్ మండల్, ఎస్ఎస్ఏ ఎం. రవి పాల్గొన్నారు.విద్యార్థుల విజయాల పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. పట్టుదల, కృషి ఉంటే గిరిజన విద్యార్థులు సైతం జాతీయ స్థాయిలో ప్రతిభ చాటగలరని నవీన్, సంతోష్ నిరూపించారని పేర్కొన్నారు.



బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే భరోసా చేద్మల్ తండాలో అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం..

దుబ్బా తండాలో భోగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌మోహన్

గాంధారి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి)

ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మదన్‌మోహన్ భరోసా ఇచ్చారు. గాంధారి మండలంలోని చేద్మల్ తండాకు చెందిన రైదాస్ హరిదాస్, రైదాస్ ప్రియాంక, ఇందల్‌సింగ్ కుటుంబాల ఇళ్లు ఇటీవల ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే మంగళవారం పరామర్శించారు. బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నూతన ప్రొసీడింగ్ కాపీలను అందించారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం దుబ్బా తండాలో కాళుబాబా హోం శ్రీ హరిచంద్ మహారాజ్ నివాసంలో నిర్వహించిన భోగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళచంద్ మహారాజ్ (బొర్గి), సురేశ్ మహారాజ్ (యమైకుంట), మందీప్ సింగ్ మహారాజ్ (నాందేడ్), సరిచంద్ మహారాజ్, జగదీశ్ మహారాజ్ తదితర ఆధ్యాత్మిక గురువులు పాల్గొని ప్రవచనాలు అందించారు. ఈ కార్యక్రమానికి లభన సమాజ్ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్లు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



గోపవర్ధన్ రెడ్డికి టీఆర్ఎస్ రైతు కమిటీ మండల అధ్యక్ష బాధ్యతలు

ప్రజా జ్యోతి,లింగంపేట్ నంబర్ 17



లింగంపేట్ మండలంలోని శెట్టుపల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన గోపవర్ధన్ రెడ్డిని టీఆర్ఎస్ రైతు కమిటీ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమించినట్లు మండల అధ్యక్షుడు పోకల సాయిరాం తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గోపవర్ధన్ రెడ్డికి పలువురు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షుడు జైల్ సింగ్, మండల యువజన అధ్యక్షుడు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి చేపట్టిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో మినీ సమావేశం మందిరంలో ఇరిగేషన్, జాతీయ రహదారులు రైల్వే శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి, వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ నంబర్ 22, మంజీరా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారుల పరిధిలోని ఎల్లారెడ్డి రుద్రూర్ సెక్షన్, 765డి పరిధిలోని ఎల్లారెడ్డి మెదక్ సెక్షన్, అలాగే ఎన్ హెచ్-166బీబీ రహదారి పనులకు సంబంధించి భూసేకరణ పురోగతిపై అధికారులతో వివరంగా చర్చించారు.ప్రాజెక్టుల వారీగా భూసేకరణకు సంబంధించిన పెండింగ్ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సమన్వయంతో చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ భూసేకరణ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, బాన్సువాడ, ఎల్లారెడ్డి ఆర్డీఓలు, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ, కామారెడ్డి ఈఈ, నిజాంసాగర్ ఈఈ, జాతీయ రహదారుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



విషాహారం తిని రెండు గేదెలు మృతి

ఎల్లారెడ్డి, నవంబర్ -17

(ప్రజా జ్యోతి)



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం కొక్కొండ గ్రామపంచాయతీ పరిధిలోని అడవి లింగల్ తాండలో విషాదం చోటుచేసుకుంది. రైతు ధనావత్ హెమ్ సింగ్ కు చెందిన రెండు గేదెలు విషాహారం తిని మృతి చెందాయి. హెమ్ సింగ్ కు మొత్తం 10 గేదెలు ఉన్నాయి. రోజు లాగానే మేతకు వెళ్లిన గేదెలు మంగళవారం ఉదయం చూసేసరికి రెండు గేదెలు మృతి చెంది కనిపించాయి. మిగతా గేదెల ఆరోగ్య పరిస్థితి నిలకడగా కనిపించడంతో రైతు హెమ్ సింగ్ వెంటనే పశువైద్య శాఖ అధికారులకు సమాచారం అందించారు. పశువైద్యులు వచ్చి మిగతా గేదెలను పరీక్షించి వైద్యం అందించారు. పశు వైద్యులు మృతి చెందిన గేదెలకు పోస్టుమార్టం చేయగా విషాహారం వల్లే మృతి చెందినట్లు తేలిందని బాధిత రైతు అన్నారు. రెండు గేదెలు మృతి చెందడంతో రైతు కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైంది.2లక్షల వరకు నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపాడు.

పేదలకు పెన్షన్లతో భరోసా
ఐదు మండలాల్లో అర్హులకు చేయూత పింఛన్ల మంజూరు పత్రాలు అందజేత

గాంధారి నవంబర్ 17(ప్రజాజ్యోతి)

అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. సదాశివనగర్ మండలం లోని అశోక్ గార్డెన్స్‌లో మంగళవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.మండలాల వారీగా తాడ్వాయిలో 407, గాంధారిలో 717, సదాశివనగర్‌లో 475, రామారెడ్డిలో 223, రాజంపేటలో 219 కుటుంబాలకు నూతనంగా పింఛన్లు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పింఛన్లు పేదలకు ఆర్థిక చేయూతనివ్వడమే కాకుండా ఆత్మగౌరవంతో జీవించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలతోపాటు పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు, పెన్షన్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.





గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యం

అధికారుల దృష్టికి క్యాసంపల్లి సర్పంచ్ అడపా శ్యామ్ వినతులు
విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి
తాగునీటి సరఫరాకు ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి

కామారెడ్డి రూరల్, నవంబర్ 17 (ప్రజాజ్యోతి)



గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా క్యాసంపల్లి గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్ ముందుకు సాగుతున్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తిస్తూ, గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఇందులో భాగంగా మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన కామారెడ్డి నియోజకవర్గ స్థాయి సమావేశంలో గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని సర్పంచులు, ఉపసర్పంచులతో పాటు జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్యాసంపల్లి గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్ మాట్లాడుతూ గ్రామంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులను వివరించారు. విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులను కోరారు.అదేవిధంగా గ్రామంలో తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించేందుకు ప్రత్యేక విద్యుత్ సదుపాయం ఎంతో అవసరమని అధికారులకు వివరించారు.గ్రామ సమస్యలే ప్రాధాన్యం.. ప్రజల అవసరాలే తన బాధ్యతగా భావిస్తూ క్యాసంపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం సర్పంచ్ అడపా శ్యామ్ అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం సమావేశంలో ప్రాధాన్యత సంతరించుకుంది. గ్రామానికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారమే లక్ష్యం

కామారెడ్డి జిల్లాలో నాలుగు అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ ఎమ్మెల్యేలను గెలిపించుకోవాలి
మైనార్టీ మోర్చా యువ నాయకులు ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాగ్ మోహన్ సింగ్

కామారెడ్డి రూరల్, నవంబర్ 17 (ప్రజాజ్యోతి)



తెలంగాణ రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాగ్ మోహన్ సింగ్ పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకునే దిశగా మైనార్టీ మోర్చా నాయకులు, యువ కార్యకర్తలు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు.కామారెడ్డి జిల్లా బీజేపీ మైనార్టీ మోర్చా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో జాగ్ మోహన్ సింగ్, బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం తగ్గుతోందని, రాష్ట్ర ప్రజలు ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి అధికారాన్ని అందించేందుకు పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మైనార్టీ మోర్చా నాయకులు ప్రజల మధ్యకు వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ముఖ్యంగా యువ నాయకులు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ గ్రామాలు, పట్టణాల్లో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కామారెడ్డి జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ జెండా ఎగురవేసేలా ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీలు రాజ్ నీస్, హరి ప్రతాప్ సింగ్, బీజేపీ మైనార్టీ మోర్చా కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు వసీం అక్రమ్, మాజీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ నేహాల్, జిల్లా జనరల్ సెక్రటరీ రాజాసింగ్, ఉపాధ్యక్షులు నహీముద్దీన్, యూసుఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

విదేశీ రాజకీయ ప్రతినిధి వ్యాఖ్యలపై సమగ్ర విచారణ జరపాలి

వీసా నిబంధనలు, ఇమ్మిగ్రేషన్ చట్టాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి
జిల్లా ఎస్పీకి బీజేపీ కామారెడ్డి జిల్లా శాఖ ఫిర్యాదు

కామారెడ్డి రూరల్, నవంబర్ 17 (ప్రజాజ్యోతి)



హైదరాబాదులో నవంబర్ 14, 2026న నిర్వహించిన 'భారత్ సమ్మిట్ 2026'లో విదేశీ రాజకీయ ప్రతినిధి, పార్టీ ఆఫ్ యూరోపియన్ సోషలిస్ట్ (పి ఈ ఎస్) సెక్రటరీ జనరల్ జియాకోమో ఫిలిబెక్ చేసిన రాజకీయ వ్యాఖ్యలపై సమగ్ర విచారణ జరిపించాలని బీజేపీ కామారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం సమర్పించింది. విదేశీ ప్రతినిధి వీసా నిబంధనలు, ఇమ్మిగ్రేషన్ చట్టాలను ఉల్లంఘించారా అనే అంశంపై విచారణ జరిపించి, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ.. భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న విదేశీ రాజకీయ సంస్థ ప్రతినిధి జియాకోమో ఫిలిబెక్ పర్యటన, ఆయన ప్రవర్తన, బహిరంగంగా చేసిన రాజకీయ వ్యాఖ్యలపై నిష్పక్షపాతంగా, సమగ్రంగా దర్యాప్తు జరపాలని కోరారు. సదస్సులో ప్రసంగిస్తూ ఆయన "ఓట్ చోర్.. గద్దీ చోడ్" () అనే రాజకీయ నినాదాన్ని లేవనెత్తి, అనంతరం దానిని ఆంగ్లంలో 'ఓటు దొంగ.. నీ పదవిని వదిలి వెళ్లు' అని అనువదించినట్లు పేర్కొన్నారు.భారతదేశ భూభాగంలో నిర్వహించిన కార్యక్రమంలో విదేశీ రాజకీయ సంస్థకు చెందిన సీనియర్ బాధ్యుడు భారత అంతర్గత రాజకీయ అంశాలపై చేసిన వ్యాఖ్యలు పలు ప్రశ్నలకు తావిస్తున్నాయని ఆయన అన్నారు. ముఖ్యంగా ఆయన భారత పర్యటనకు ప్రకటించిన ఉద్దేశం ఏమిటి? ఏ కేటగిరీ వీసాపై దేశంలోకి ప్రవేశించారు? ఆ వీసా నిబంధనల ప్రకారం రాజకీయ వ్యాఖ్యలు చేయడానికి అనుమతి ఉందా? దేశంలోకి ప్రవేశించేందుకు, నివసించేందుకు విధించిన నిబంధనలు పాటించారా? అనే అంశాలపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్, 2025' కింద సదస్సు నిర్వాహకుల పాత్రను కూడా పరిశీలించి, నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే నిర్వాహకులపై తగిన చట్టపరమైన, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు.దేశ అంతర్గత రాజకీయ వ్యవహారాల్లో విదేశీ రాజకీయ ప్రతినిధుల జోక్యానికి సంబంధించిన అంశాలను ప్రభుత్వం, సంబంధిత అధికారులు తీవ్రంగా పరిగణించాలని నీలం చిన్న రాజులు కోరారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే మదన్ మోహన్
-ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (ప్రజాజ్యోతి)



ప్రభుత్వం నూతనంగా లబ్ధిదారులకు అండగా మంగళవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన చేయూత పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ 5 మండలాల్లో 1,741 కుటుంబాలకు సంక్షేమ భరోసా కల్పించడం జరిగింది.సదాశివనగర్ మండల కేంద్రంలోని అశోక్ గార్డెన్స్‌లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో నూతన చేయూత పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని తాడ్వాయి, గాంధారి, సదాశివనగర్, రామారెడ్డి, రాజంపేట్ మండలాలలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పెన్షన్ల మంజూరు పత్రాలను అందజేశారు.మండలాల వారీగా పెన్షన్ల వివరాలు తాడ్వాయి -- 407, గాంధారి -- 717,సదాశివనగర్ -- 475,రామారెడ్డి -- 223 కుటుంబాలకు,రాజంపేట్ -- 219 కుటుంబాలకుమొత్తం -- 1,741 లబ్ధిదారుల చేత పంపిన పత్రాలను అందజేయడం జరిగింది.ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ..!అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. పెన్షన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, అర్హులైన కుటుంబాలకు ఆత్మగౌరవంతో జీవించేందుకు తోడ్పడే భరోసా అని పేర్కొన్నారు.నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రతి పేద కుటుంబ సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలకు మరింత చేయూత అందించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు, రామారెడ్డి ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967

అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- అర్హులకు మంజూరు పత్రాలు అందజేత - ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

సదాశివనగర్ నవంబర్ 17 (ప్రజాజ్యోతి)

ఎల్లారెడ్డి అసెంబ్లీ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామ శివారులోని అశోక్ గార్డెన్ లొ నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలనలో అర్హులైన కొందరికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అండగా నిలుస్తున్నాయని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందాలని, ఏ ఒక్క పేద కుటుంబం సంక్షేమ పథకాలకు దూరం కాకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారి సంతోష్ కుమార్. సదాశివనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి. అడ్లూర్ ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ బొంబోతుల లింగ గౌడ్. వివిధ గ్రామాల సర్పంచులు,



ఉప సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

RWS ఏఈ.. తాగునీటి పనులపై ప్రత్యేక పరిశీలన

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 17

లింగంపేట్ మండలంలోని పోతాయిపల్లి, పోల్కంపేట్, కోమట్‌పల్లి గ్రామాల్లో =ఔా ఏఈ ప్రత్యేకంగా పర్యటించి తాగునీటి సరఫరా పనులను పరిశీలించారు. గ్రామాల్లో చేపట్టిన జలసిరి పనులు, ఇంకుడు గుంతల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో తనిఖీచేశారు.ఈ సందర్భంగా పనుల నాణ్యతను పరిశీలించి, తాగునీటి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాల్లో తాగునీటి వసతుల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ మాలహరి, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

- జక్రాన్‌పల్లి మండలంలో 591 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ
- దివ్యాంగులకు నెలకు రూ.4,016, ఇతర లబ్ధిదారులకు రూ.2,016 చొప్పున పింఛన్
- పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- రూరల్ నియోజకవర్గాన్ని గుడిసెలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం
- ఈ నెల 19న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం
- ఎల్‌నినో నేపథ్యంలో రైతులు రెండో పంటగా వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి
- గుత్వా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని స్పష్టీకరణ..

జక్రన్ పల్లి ప్రజా జ్యోతి

అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు.మంగళవారం జక్రాన్‌పల్లి మండల పరిధిలో మంజూరైన చేయూత పింఛన్ పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం 591 మంది లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. వీరిలో 322 మంది వితంతువులు, 63 మంది ఒంటరి మహిళలు, 137 మంది దివ్యాంగులు, 69 మంది గీత కార్మికులు ఉన్నారు. దివ్యాంగులకు నెలకు రూ.4,016, మిగతా లబ్ధిదారులకు నెలకు రూ.2,016 చొప్పున ప్రభుత్వం పింఛన్ అందిస్తుందని తెలిపారు.

గతంలో కాగితాలకే పరిమితమైన పింఛన్లు.. నేడు కాంగ్రెస్ ప్రజాపాలనలో అమలు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పింఛన్ల విషయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం సుమారు రూ.9 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిందని, వాటికి వడ్డీలు చెల్లిస్తూ అనేక ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లున్నామని తెలిపారు.

దేశ స్వాతంత్ర్యం కోసం, దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, అలాంటి పార్టీకి దేశభక్తి గురించి చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించిందని, ఇప్పటివరకు ఈ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి రూ.13 వేల కోట్లకు పైగా చెల్లించిందని తెలిపారు. మహిళల ఆరోగ్య భద్రత కోసం ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని పేర్కొన్నారు.గత పదేళ్లలో పేదలకు కొత్త రేషన్ కార్డులు అందించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తోందని తెలిపారు. రైతులతో పాటు గృహ అవసరాలకు కూడా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో సుమారు 3,500 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, రెండో విడతలో మరో 2,500 ఇళ్ల నిర్మాణానికి రంగం సిద్ధమైందని, మొత్తంగా 6,000 ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నామని వెల్లడించారు. ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల ముఖాల్లో కనిపిస్తున్న ఆనందం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాన్ని గుడిసెలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.79 వేల కోట్ల వడ్డీలేని రుణాలు మహిళా సంఘాలకు అందించామని పేర్కొన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 150కి పైగా మహిళా సంఘ భవనాలను మంజూరు చేశామని తెలిపారు. మహిళా సంఘాలకు బస్సులు అద్దెకు తీసుకొని నిర్వహించుకునే అవకాశం కల్పించడం ద్వారా నెలకు సుమారు రూ.70 వేల ఆదాయం పొందుతున్నారని వివరించారు. పెట్రోల్ బంకులు, ఇతర వ్యాపారాలు నిర్వహించుకునేలా మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు.దేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ఈ నెల 19న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించనున్నామని వెల్లడించారు.

విద్య, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం

విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే అన్నారు.



పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తూ నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని మల్కాపూర్‌లో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, అదనపు తరగతి గదుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వాలు సుమారు 90 శాతం ప్రాజెక్టులను పెండింగ్‌లో పెట్టాయని, వాటిని పూర్తి చేయడంతో పాటు కొత్త అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోందని అన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర.. ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో తీసుకున్న నిర్ణయాల ఫలితంగా నేడు వరి రైతులకు మంచి గిట్టుబాటు ధర లభిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. క్వింటాల్ ధాన్యానికి రూ.2,461 మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ కలిపి రూ.2,961 చెల్లిస్తున్నామని, మార్కెట్‌లో కూడా ధాన్యానికి రూ.3 వేల వరకు ధర లభిస్తోందని పేర్కొన్నారు. రైతులు తొందరపడి తక్కువ ధరకు ధాన్యం విక్రయించవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. రైతును రాజు చేయడమంటే పంటలకు గిట్టుబాటు ధర కల్పించి వారి కుటుంబాల్లో ఆర్థిక సంతోషం నింపడమేనని అన్నారు. అయితే ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, భూగర్భ జలమట్టం తగ్గుతున్నందున నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. రెండో పంటగా వరి సాగు చేయకుండా ఆరుతడి పంటలు సాగు చేయాలని కోరారు. ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ కూలీలకు ఉపాధి తగ్గుతుందనే ఆందోళన అవసరం లేదని, ఉపాధి హామీ పథకం కింద పనిదినాలను 100 నుంచి 150 రోజులకు పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ప్రతిపక్షాల విమర్శలకు భయపడేది లేదు.. ప్రజలకే జవాబుదారీగా ఉంటాం

2047 రైజింగ్ తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుంటే, ప్రతిపక్ష బీజేపీ రాష్ట్ర అభివృద్ధికి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తోందని ఎమ్మెల్యే విమర్శించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రూ.30 వేల కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వ సహకారం కోరినా స్పందన లేదని అన్నారు. స్థానిక బీజేపీ ఎంపీ అరవింద్ రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని హితవు పలికారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రెస్‌మీట్లు పెట్టి చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు. పసుపు ధర పెరగడానికి ఎంపీ అరవింద్ కారణమని చెప్పడం అవాస్తవమని, మార్కెట్‌లో పసుపు సరఫరా తగ్గడం వల్లే ధర పెరిగిందని స్పష్టం చేశారు. జైశ్రీరామ్ నినాదంతో మత రాజకీయాలను ప్రేరేపించడం బీజేపీ విధానమని విమర్శించారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలకు స్పందించాల్సిన అవసరం తమకు లేదని, ప్రజలకు మాత్రమే జవాబుదారీగా ఉంటామని స్పష్టం చేశారు.పింఛన్ల మంజూరులో కొంత ఆలస్యం జరిగినప్పటికీ అర్హులైన వారందరికీ తప్పకుండా పింఛన్లు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు పింఛన్లు మంజూరు కాని వారు అధైర్యపడవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులు ఎలాంటి పక్షపాతం లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని, ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, మాజీ ఐసీడీఎంఎస్ చైర్మన్ సాయిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంజయ్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాజన్న, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మునిపల్లి సాయిరెడ్డి, చిన్నారెడ్డి, ఉమ్మాజి నరేష్, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పింఛన్ లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే

- ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

- అడ్లూర్ ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ లింగ గౌడ్

సదాశివనగర్. నవంబర్ 17(ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను కలిసి ప్రధాన ప్రజా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల భవనాలకు స్థలాల కేటాయింపు, రైతుల భూ సమస్యలు, పట్టాదార్ పాస్‌బుక్‌ల జారీ, నకిలీ విత్తనాల నియంత్రణ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు, పేదలకు ఇంటి స్థలాలు, జర్నలిస్టుల సంక్షేమం, కమ్యూనిటీ భవనాల నిర్మాణం తదితర అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే రైతులకు మొక్కజొన్న, జొన్న కొనుగోలు పరిమితుల పెంపు, ఖాళీ రేషన్ షాప్ డీలర్ పోస్టుల భర్తీ, కొత్త మీ-సేవ కేంద్రాల ఏర్పాటు సహా మొత్తం 13 అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, ఎల్లారెడ్డి అభివృద్ధే తమ లక్ష్యమని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు. పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్లూర్ ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ బొంబోతుల లింగ గౌడ్ ఎల్లారెడ్డి నియోజకవర్గ వివిధ మండలాల అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డి ప్రజా సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే మదన్ మోహన్

ఎల్లారెడ్డి, నవంబర్ -17(ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మదన్ మోహన్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను కలిసి 13 ప్రధాన ప్రజా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల భవనాలకు స్థలాల కేటాయింపు, రైతుల భూ సమస్యలు, పట్టాదార్ పాస్‌బుక్‌ల జారీ, నకిలీ విత్తనాల నియంత్రణ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు, పేదలకు ఇంటి స్థలాలు, జర్నలిస్టుల సంక్షేమం, కమ్యూనిటీ భవనాల నిర్మాణం తదితర అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.అలాగే రైతులకు మొక్కజొన్న, జొన్న కొనుగోలు పరిమితుల పెంపు, ఖాళీ రేషన్ షాప్ డీలర్ పోస్టుల భర్తీ, కొత్త మీ-సేవ కేంద్రాల ఏర్పాటు సహా మొత్తం 13 అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, ఎల్లారెడ్డి అభివృద్ధే తమ లక్ష్యమని ఎమ్మెల్యే మదన్ మోహన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

